సిద్దిపేట : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

రాయపోల్ : మాజీ ఎమ్మెల్సీ పారూఖ్ హుస్సేన్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న రాయపోల్ మండల బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్: స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్

గజ్వేల్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

వర్గల్ : వేలూర్ ఈద్గాలో ప్రార్థనలు అనంతరం ముస్లింలు

మిరుదొడ్డి: అల్వాల్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ గజ్జల సాయిలు

ప్రార్థనలు.. ఆలింగనాలు

సిద్దిపేట జిల్లావ్యాప్తంగా గురువారం రంజాన్ పండుగను ముస్లింలు ఘంగా జరుపుకొన్నారు. ఆయా గ్రామాల్లో పేద, ధనిక తేడా లేకుండా ముస్లింలందరూ నూతన వస్త్రాలు ధరించి అత్యంత భక్తి శ్రద్ధలతో మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరి నొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పలు చోట్ల రంజాన్ వేడుకల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఏప్రిల్ 11

కొమురవెల్లి : ఐనాపూర్‌లో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొంటున్న చిన్నారులు

మద్దూరు ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

చేర్యాలలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, నాయకులు

నారాయణరావుపేటలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ కుమ్మరవేని అనసూయ W/o. లింగం, చంద్లాపూర్ గ్రామం చిన్నకోడూర్ మండలం సిద్దిపేట జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించచున్నారు. ఇట్టి విషయంలో తన యొక్క స్వంత ఆస్థి అయిన ఖాళీ స్థలం ప్లాట్ నెం.16, దీని యొక్క విస్తీర్ణం: 200 చ॥గ॥ మరియు దీని యొక్క సర్వేనెం. 85 లింగారెడ్డిపల్లి గ్రామ, మధిర లింగారెడ్డిపల్లి సిద్దిపేట మండలం మరియు జిల్లా గారు నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పై ఆస్థికి సంబంధించి ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఏలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ వ్యాజములు ఉన్నచో ఈప్రకటన వెలువడిన (7) దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని దృవీకరించబడును.

తేది:11-04-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, DUBBAK AT: DUBBAK

O.S.No. 111 of 2022

Between:
Pentam Yadaiah ....Plaintiff
A N D
Pentam Rajanarsamma & Others ....Defendants

Def. No. 4 to 6.

D4. Smt. Vijaya, W/o. B. Kanakaiah, Aged 38 Yrs, Occ: Housewife,
D5. Smt. P. Lalitha, D/o. P. Raja Narsaiah Aged 32 Yrs,Occ: House Wife
D6. P. Sai, S/o. P. Raja Narsaiah, Aged about 28 Yrs, Occ: Pvt Service, All R/o. 1-1-128, (7-153 old) Dubbaka (V & M) Siddipet Dist.

That the above named Plaintiff has filed the suit O.S.No.111/2-22 before the **Hon'ble Junior civil judge court, Dubbak, at: Dubbak,** against you and others for partition and separate possession of suit schedule properties. That the Hon'ble court was pleased to post the above case on **04-06-2024**, for your appearance, counter and defend the same.
Therefore, you are hereby required to appear before the **Hon'ble Junior Civil Judge Court, Dubbak, at Dubbak** on **04-06-2024 at 10-30 A.M.** to appear and defend the same, failing which, the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
Sd/- Ch. Bhoopathi, Advocate Sangareddy

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, DUBBAK AT: DUBBAK

I.A. No. 453 of 2022 in O.S.No. 111 of 2022

Between:
Pentam Yadaiah ....Pet/Plaintiff
A N D
Pentam Rajanarsamma & Others ....Res/Defendants

Res. No. 4 to 6.

R4. Smt. Vijaya, W/o. B. Kanakaiah, Aged 38 Yrs, Occ: Housewife,
R5. Smt. P. Lalitha, D/o. P. Raja Narsaiah Aged 32 Yrs,Occ: House Wife
R6. P. Sai, P. Raja Narsaiah, Aged about 28 Yrs, Occ: Pvt Service, All R/o. 1-1-128, (7-153 old) Dubbaka (V & M) Siddipet Dist.

That the above named Plaintiff has filed the suit O.S.No.111/2-22 before the **Hon'ble Junior Civil Judge Court, Dubbak, at: Dubbak,** against you and others for partition and separate possession of suit schedule properties. In which one I.A. No. 453/2022 has filed for grant of injunction. That the Hon'ble court was pleased to post the above case on **04-06-2024**, for your appearance, counter and defend the same.
Therefore, you are hereby required to appear before the **Hon'ble Junior Civil Judge Court, Dubbak, at Dubbak** on **04-06-2024 at 10-30 A.M.** to appear and defend the same, failing which, the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
Sd/- Ch. Bhoopathi, Advocate Sangareddy

సిద్దిపేట: మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి

చేర్యాలలో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు భూమిగారి రాజేందర్ నాయకులు

ధూళిమిట్టలో జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

పూలేకి ఘన నివాళి

మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మహనీయుడు జ్యోతిరావు బాపూలే అని పలువురు ప్రజాప్రతినిధులు కొనియాడారు. పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. సమాజ శ్రేయస్సు కోసం చేసిన సేవలు మరు వలేనివని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఏప్రిల్ 11

హుస్నాబాద్‌లో దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న జేఏసీ కో-ఆర్డినేటర్ మేకల వీరన్నయాదవ్, పలువురు నాయకులు

గజ్వేల్ : జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, నాయకులు

సిద్దిపేట అర్బన్: కలెక్టరేట్‌లో పూలేచిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ మను చౌదరి, ఇతర అధికారులు

హుస్నాబాద్‌టౌన్: మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

హుస్నాబాద్, ఏప్రిల్ 11: పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీశ్ తండ్రి తిరుపతి అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం బాధిత కుటుంబసభ్యులను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ పరామర్శించారు.

బెల్ట్‌షాప్‌పై తనిఖీ

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 11 : అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాప్‌పై పోలీసుల రైడ్ చేసి 4.220 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గురువారం టూటౌన్ సీఐ ఉపేందర్ వివరాలను వెల్లడించారు. హనుమాన్ నగర్‌లో స్వప్న కిరాణం దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తుందన్న సమాచారంతో తనిఖీ చేసి, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఉత్సవాలకు ఆహ్వానం

సిద్దిపేట కమాన్, ఏప్రిల్ 11 : ఉత్సవాలకు రావాలని కోరుతూ పలువురు.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి గురువారం ఆలయాల ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు ఆహ్వాన పత్రికను సిద్దిపేటలో అందజేశారు. సిద్దిపేట పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవని ఉత్సవాలకు హాజరు కావాలని, నారాయణరావుపేట కుర్మ సంఘం కులస్తులు బీరప్ప ఉత్సవాలకు రావాలని, విఠలాపూర్‌లో గౌడ్స్ ఆధ్వర్యంలో జరిగే ఎల్లమ్మ ఉత్సవాలకు రావాలని ఆహ్వానం పలికారు.

మాజీ మంత్రి హరీశ్ రావు, వెంకట్‌రామిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నిర్వాహకులు

రామవరం రెడ్డి సంఘం అధ్యక్షుడిగా మహేందర్‌రెడ్డి

అక్కన్నపేట, ఏప్రిల్ 11: మండలంలోని రామవరం రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ఎడబోయిన మహేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం గ్రామంలో రెడ్డి సంఘం సభ్యులు సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ఎడబోయిన మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఒలాద్రి వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లుగా ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి, ఇర్రి శ్రీధర్‌రెడ్డి, బొడిగం సురేందర్ రెడ్డి, ఎడమల మల్లారెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, ఎడబోయిన ప్రతాపరెడ్డి, రిక్కల వెంకట్‌రెడ్డి, ఎడబోయిన రామకృష్ణరెడ్డి ఎన్నికయ్యారు. నూతన కమిటీని రెడ్డి సంఘం సభ్యులు సన్మానించి, స్వీట్లను పంపిణీ చేశారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు తీపిరెడ్డి మహేశ్‌రెడ్డి

మిరుదొడ్డి, ఏప్రిల్ 11 : సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించాలని బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు తీపిరెడ్డి మహేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మిరుదొడ్డిలో ఈ నెల 13న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గం స్థాయి విద్యార్థి యువ గర్జన, సోషల్ మీడియా సదస్సుపై సమావేశం నిర్వహించారు. ఎంపీగా వెంకట్రామిరెడ్డిని గెలిపించడానికి యువత సైనికుల్లా నిరంతరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువతా విభాగం మిరుదొడ్డి మండలాధ్యక్షుడు ధర్మారం కుమార్, నాయకులు అహ్మద్, నితిన్, రాకేశ్, మూర్తి, కర్ణాకర్ రెడ్డి, యాదగిరి, చందు, వెంకటేశ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం

దౌల్తాబాద్ మండల బీఆర్ఆర్ఎస్ నాయకుడు యాదవరెడ్డి

రాయపోల్, ఏప్రిల్ 11 : మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు సర్వుగారి యాదవరెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం అహ్మద్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. దౌల్తాబాద్ మండలంలో ఎలాంటి అసంతృప్తి లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో పని చేస్తూ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయానికి తీవ్రంగా కృషి చేస్తామన్నారు. కేంద్రంలో మోదీ,రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

కథా సంకలనానికి జక్కాపూర్ విద్యార్థిని ఎంపిక

విద్యార్థిని నందిని

నారాయణరావుపేట, ఏప్రిల్ 11 : హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ సారస్వత పరిషత్ బాలల కథా సంకలనానికి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల నుంచి 61 కథలు రాగా, 31 మంది కథలు ఎంపిక చేశారు. ఈ మేరకు మండల పరిధిలోని జక్కాపూర్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని బోయిని నందిని రాసిన 'బానిసలు' కథ ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ షౌకత్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని నందినిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు బైతి దుర్గయ్యను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

రైతు సమస్యలపై ఏఐకేఎస్ పోరాటం

సిద్దిపేట కమాన్, ఏప్రిల్ 11 : దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసేది ఏఐకేఎస్ మాత్రమేనని తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట రైతు సంఘం ఆఫీస్ వద్ద అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) దినోత్సవం సందర్భంగా రైతు సంఘం జెండా ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సల్లారపు తిరుపతి రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, తిప్పారపు శ్రీనివాస్, రాజవర్ధన్‌రెడ్డి, కనకచారి, భూపతి రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో..

కొమురవెల్లి, ఏప్రిల్ 11 : రైతాంగ సమస్యలపై పోరాటం చేసేది ఆర్ ఇండియా కిషన్ సభ మాత్రమే అని రైతు సంఘం మండల కార్యదర్శి బి.కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఏఐకేఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐకేఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆరుట్ల దయానంద్, మల్లేశం, వుల్లంపల్లి సాయి లు, రవీందర్, నూకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలపై ఉద్యమించాలి

చేర్యాల, ఏప్రిల్ 11 : దేశ వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై అఖిల భారత కిసాన్ సభ అలుపెరుగని పోరాటం చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు నక్కల యాదవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలపై నిరంత రం ఉద్యమించాలన్నారు.

దుర్గమ్మ గుడికి విరాళం

సురేందర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న సంజీవరెడ్డి, గ్రామస్తులు

అక్కన్నపేట, ఏప్రిల్ 11: మండల కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న దుర్గమ్మ గుడికి కట్కూరుకు చెందిన చింతల సురేందర్‌రెడ్డి-కవిత దంపతులు గురువారం రూ. 25116 విరాళాన్ని మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డికి అందజేశారు. తన తండ్రి చింతల ఆదిరెడ్డి జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందజేసినట్లు చెప్పారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

యువగర్జన సభను విజయవంతం చేద్దాం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాక,ఏప్రిల్11 : ఈ నెల 13న (శనివారం) దౌల్తాబాద్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ యువగర్జన సభకు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ దుబ్బాక మండల యూత్ అధ్యక్షుడు పోలబోయిన గణేశ్ గౌడ్ కోరారు. గురువారం దుబ్బాకలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో దేవరాజ్, చందురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్‌లో..

రాయపోల్,ఏప్రిల్ 11 : దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఈనెల 13న జరగనున్న బీఆర్ఎస్ నియోజక వర్గ స్థాయి యువభేరి సభను జయప్రదం చేయాలని దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ యవజన నాయకుడు సయ్యద్ కల్లీలొద్దీన్ పిలుపు నిచ్చారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 11 : లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ బి.అనురాధ ఆదేశాలనుసారం జిల్లా వ్యాప్తంగా సీఐలు, ఎస్సైలు, సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేల కంటే ఎక్కువ నగదు వెంట తీసుకెళ్లవద్దని సూచించారు. ఎవరైనా అత్యవసరమైతే అధారాలు చూపాలని సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత

కొండపాక(కుకునూరుపల్లి) ఏప్రిల్ 11 : కొండపాక మండల కేంద్రంలో తిరుపతి సాయికృష్ణ అక్రమంగా రేషన్ బియ్యం దాచిపెట్టాడనే సమాచారంతో గురువారం సిద్దిపేట జిల్లా టాస్క్‌ఫోర్స్, కుకునూరుపల్లి పోలీసులు ఇంటిపై దాడి చేసి అక్రమంగా దాచిన 18 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు అనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యం గా ఉంచుతామన్నారు.

మానసిక దివ్యాంగులకు బ్యాగుల పంపిణీ

విద్యార్థులతో డాక్టర్ భాస్కర్

సిద్దిపేట టౌన్/సిద్దిపేట కమాన్,ఏప్రిల్ 11 : అభయజ్యోతి మానసిక పాఠశాల దివ్యాంగులకు ప్రముఖ వైద్యుడు భాస్కర్ రూ. 25 వేల విలువగల స్కూల్ బ్యాగు లు, లంచ్ బాటిల్స్, నోట్ బుక్స్‌ను గురువారం సిద్దిపేట లయన్స్ భవన్‌లో పంపి ణీ చేశారు. అభయజ్యోతి పాఠశాల వ్యవస్థపకుడు జోజి, తిరుమలేశ్, వినయ్, తిరుపతిరెడ్డి, రమేశ్, సుభాశ్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.